కొడిమ్యాల: చెప్యాలలో అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేదని పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్‌ను నిలదీస్తున్న గ్రామస్తులు

రాయికల్ : అల్లీపూర్ సభలో గ్రామస్తులకు సర్ది చెబుతున్న అధికారులు, పోలీసులు

రసాభాసగా గ్రామసభలు

- అర్హుల జాబితాల్లో పేరు లేకపోవడంతో అధికారులను నిలదీసిన గ్రామస్తులు

రాయికల్/కొడిమ్యాల/గొల్లపల్లి/వెల్గటూర్, జనవరి 24: రాయికల్ మండలం అల్లీపూర్, దావనపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుకు సంబంధించి అధికారులు అర్హుల పేర్లు చదువుతుండగా, ఎక్కడికక్కడ నిలదీశారు. తమ పేర్లు లేవని, అర్హుల ఎంపిక సరిగ్గా జరగలేదంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించారు. అలాగే, కొడిమ్యాల మండలం చెప్యాల, నమిలకొండ, శ్రీరాములపల్లి గ్రామాల్లో అనర్హుల పేర్లు వచ్చాయని ప్రజలు అధికారులను నిలదీశారు. చెప్యాలలో బంగ్లాలు ఉన్న వారి పేర్లు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో వచ్చాయని, పేదల పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు.? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో పేరు చదవకుండానే గ్రామ సభను అధికారులు ముగించారు. కాగా, ప్రజలు అధికారులను ప్రశ్నిస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, నమిలకొండ, శ్రీరాములపల్లిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ పనులకు వెళ్లని వారి పేర్లు వచ్చాయని, నిత్యం వెళ్లే వారి పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు. నల్లగొండ, గంగారాంతాండ, కోనాపూర్ గ్రామాల్లో తమ పేర్లు రాలేదని ప్రజలు అధికారులను నిలదీశారు. ఎంపీడీవో స్వరూప, పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్, పశువైద్యాధికారి కమలాకర్, నాయబ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్ పాల్గొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు చిల్వకోడూర్, గంగదేవిపల్లె, రాఘవపట్నం, శంకర్‌రావుపేట, తిర్మలాపూర్, వెనుగుమట్ల, వెల్గటూర్ మండలం పైడిపెల్లిలో నాలుగు పథకాలకు సంబంధించిన జాబితాల్లో తమ పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు. ప్రత్యేకాధికారులు కిశోర్, కరుణ, రామ్‌రెడ్డి, కార్యదర్శులు మధుసూదన్, రవిరాజ్, రవీందర్, నరేశ్ పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాలటౌన్: మాట్లాడుతున్న ఐఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

జగిత్యాల టౌన్/కోరుట్ల/రాయికల్, జనవరి 24: బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షుడు డాక్టర్ గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్లు కనకదుర్గ, శ్రీలత, జ్యోష్న, శ్రావణి, ప్రధానోపాధ్యాయుడు రామానుజం, దేవయ్య, రజిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్యంరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి రాజ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేశ్, రవీందర్, మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, అలీ రాజా, నాగరాజు, తిరుమల, సామల గంగాధర్, వనిత, గంగాధర్, యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

సారంగాపూర్/రాయికల్, జనవరి 24: ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. కాగా, సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి, రాయికల్ పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన గ్రామసభలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రజలు అధైర్యపడొద్దన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఎంపీడీవోలు చౌడారపు వెంకటేశ్, లచ్చాలు, తహసీల్దార్లు జమీర్, ముంతాజొద్దీన్, ఎంపీవో సలీమ్, ఏవోలు ప్రదీప్‌రెడ్డి, రాజ్‌కుమార్, రాయికల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ప్రత్యేకాధికారి రాము, వైస్ చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు మ్యాకల అనురాధ-రమేశ్, మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి, వల్లకొండ మహేశ్, మేనేజర్ వెంకటి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



కోరుట్ల: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, జనవరి 24: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు నర్సయ్య, రాఘవులు, వెంకటేశం, సుధాకర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు నవీన్, గంగాధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మల్లాపూర్, జనవరి 24: మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల భూమిపూజ చేశారు. అలాగే, రాఘవపేటలోని ప్రభుత్వ పాఠశాలలో వేసిన బోరు మోటారును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



మల్యాలలో సహకార సంఘ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, జనవరి 24: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మల్యాల మండలంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేయడంతో పాటు నూతన సహకార సంఘ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. మల్యాలలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ చంద్రశేఖర్, ఏఈఈలు ఇబ్రహీం మునావర్, జ్ఞానేశ్వర్, ఎంపీడీవో అవునూరి స్వాతి, తహసీల్దార్ మునీందర్, సీఐ నీలం రవి, ఎస్ఐ నరేశ్‌కుమార్, సహకార సంఘ నోడల్ అధికారి అశోక్, నాయకులు రాంలింగారెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దారం ఆదిరెడ్డి, దొంగ ఆనందరెడ్డి, ప్రతాప్, సతీశ్ రెడ్డి, మల్లేశం యాదవ్, వలీ మహ్మద్, నరసింహారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, విజయ్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, చారి, హరినాథ్, గోవర్ధన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం

జగిత్యాల, జనవరి 24: జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ 50వ వార్షికోత్సవంతో పాటు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జేఎస్ షిండే పుట్టిన రోజును పురస్కరించుకొని జగిత్యాలలోని భారతి బ్లడ్ బ్యాంక్‌లో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, 20 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాలిపల్లి నర్సయ్య, పాల్తెపు శంకర్, వడ్లకొండ రవీందర్, వేణుమాధవరావు, భూమేశ్వర్, రమేశ్, రమణ, రామకృష్ణ, వేణు, శ్రీనివాస్, కార్తీక్, జీవన్, మధు, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి ఒకరికి తీవ్రగాయాలు

జగిత్యాల రూరల్, జనవరి 24: ధరూర్ గ్రామానికి చెందిన అలిశెట్టి అంజయ్య స్థానిక ఎస్సారెస్పీ ప్రధాన కెనాల్‌లో కరెంట్ మోటార్ రిపేర్ చేయడానికి శుక్రవారం దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అగ్నిమాపక శాఖ రిస్క్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని బయటకు తీశారు. శంకర్‌ను పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణకాంత్, ఎల్ఎఫ్ మధు, ఆపరేటర్లు మల్లేశం, వెంకటేశ్వర్లు, సుధాకర్, ఫైర్‌మెన్లు వేణు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి స్మార్ట్ టీవీ వితరణ

ధర్మపురి, జనవరి 24: పట్టణంలోని న్యూహరిజన వాడలో గల అంగన్‌వాడీ కేంద్రానికి ధర్మపురికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు దామెర రామ్ సుధాకర్‌రావు రూ.25వేల విలువైన స్మార్ట్ టీవీ అందజేశారు. స్మార్ట్ టీవీని శుక్రవారం సీడీపీవో వాణిశ్రీ ప్రారంభించారు.

క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల, జనవరి 24: క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడా పోటీలు శుక్ర, శనివారాల్లో జరుగుతాయని, ఆదివారం ఫైనల్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, సైకాలజిస్ట్ పోలవేణి భూమేశ్, నెహ్రూ యువకేంద్రం వలంటీరు మారం గణేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న కరస్పాండెంట్

జగిత్యాల, జనవరి 24: జిల్లా కేంద్రంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులకు ప్రథమ సంవత్సరం విద్యార్థినులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థినులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాలల హక్కుల సంరక్షణపై అవగాహన

సారంగాపూర్, జనవరి 24: లక్ష్మీదేవిపల్లిలోని ఎంపీయూపీఎస్‌లో శుక్రవారం తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల సంరక్షణ, బ్యాడ్ టచ్, గుడ్ టచ్, ప్రభుత్వ హెల్ప్ లైన్ నంబర్లు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫౌండేషన్ నిర్వాహకుడు అటుకుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి, రజిత, శారద, కే రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

ర్యాలీగా వస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబసభ్యులు

కోరుట్ల, జనవరి 24: వాహనదారులు అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చునని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించిన డ్రైవర్స్ డే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. డ్రైవర్లు వాహనాలను ఏకాగ్రతతో నడుపాలన్నారు. అంతకుముందు ఆర్టీసీ ఉద్యోగులు, వారి పిల్లలతో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాలపై ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ సాహిత్య సేవా సంస్థ వార్షికోత్సవం

కోరుట్ల, జనవరి 24: పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో శుక్రవారం స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ 9వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురిని సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

కోరుట్ల, జనవరి 24: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సీఐ సురేశ్‌బాబు సూచించారు. పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ బారీ, ప్రిన్సిపాల్ సెలీనాబారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలి

మేడిపల్లి, జనవరి 24: ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలని ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులు బాబు మహరాజ్, ప్రేమ్, అన్వేష్, విజయ్, శంకర్, నరేశ్ పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన చింతకుంట వాసులు

కథలాపూర్, జనవరి 24: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన నాయకులు శుక్రవారం వేములవాడలో విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చింతకుంటలో వచ్చే నెల 7 నుంచి నిర్వహించే సత్యానంద ఆశ్రమ స్వర్ణోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో విశోకతీర్థస్వామి, నాయకులు చెదలు సత్యనారాయణ, భైర మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగిన కౌన్సిలర్

కోరుట్ల, జనవరి 24: పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ మాడవేణి నరేశ్-స్వప్న దంపతులు శుక్రవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో త్రివేణి సంగమం నుంచి తెచ్చిన గంగజలంతో కార్మికుల పాదాలు కడిగి, నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, సాగర్, ఉదయ్, రాజేందర్, ధనుంజయ్, రాజశేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడి పాదాలు కడుగుతున్న కౌన్సిలర్ నరేశ్ దంపతులు

భరతమాత విగ్రహం ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్, జనవరి 24: జగిత్యాల పట్టణంలో భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భారత్ సురక్ష సమితి నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, బండారి మల్లికార్జున్, గాదాసు భూమయ్య, రామచంద్రం, విక్రమ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓరియంటేషన్ కార్యక్రమం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

జగిత్యాల టౌన్, జనవరి 24: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో ఉన్నతి సంస్థ సౌజన్యంతో ఉద్యోగ నైపుణ్య శిక్షణ (ఓరియంటేషన్) కార్యక్రమం నిర్వహించారు. ట్రైనర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులకు ఉన్నతి సంస్థ ద్వారా ఇచ్చే 30 రోజుల శిక్షణ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ కే రామకృష్ణ, టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్ నీరజ, మెంటర్ తిరుపతి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, వాసవి, శ్రీలత, వరప్రసాద్, రాంచంద్రం, మల్లికార్జున్, జమున పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రం ఏర్పాటు

రాయికల్, జనవరి 24: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మీసేవ కేంద్రాన్ని ఎంఈవో శ్రీపతి రాఘవులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ కేంద్రం నిర్వాహకుడు గంట్యాల ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా ప్రజలకు ఒరిగేదేమి లేదు

కొడిమ్యాల, జనవరి 24: కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా ప్రజలకు ఒరిగేదేమి లేదని బీజేపీ మండలాధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ గ్రామ సభల ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాజు, రమేశ్, అజయ్, అనిల్, అంజి పాల్గొన్నారు.

పెద్దపులి సంచారంతో భయాందోళనలో ప్రజలు

కొడిమ్యాల, జనవరి 24: మండలంలోని కొండాపూర్‌లో గుండు బాబుకు చెందిన ఆవుపై బుధవారం రాత్రి పెద్ద పులి దాడి చేయడంతో మృతిచెందింది. ఆవు కళేభరం ఉన్న ప్రదేశంలో గురువారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్పటికీ పూర్తి స్థాయిలో ఫొటోలు వీడియోలు డౌన్‌లోడ్ కాలేదు. దీంతో అటవీ శాఖ అధికారులు మొహినొద్దీన్, ముషిర్ శుక్రవారం తిరిగి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు ఈ ప్రాంతానికి పులి వచ్చి తిని వెళ్తుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. గుండు బాబుకు తక్షణ సాయం కింద రూ 5 వేలు అందజేశారు. కాగా, పులి ఆవును చంపి తినడంతో కొండాపూర్, బొల్లెన్‌చెరువు, దమ్మయ్యపేట, గంగారాంతాండ, సూరంపేట, రామకిష్టాపూర్, నల్లగొండ, కోనాపూర్ గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

రైతు బాబుకు నగదు అందజేస్తున్న అటవీ శాఖ అధికారులు

అర్బన్ ఫారెస్ట్ పార్కు ప్రారంభం

అర్బన్ ఫారెస్ట్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, జనవరి 24: జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో రూ.2 కోట్లతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్కును ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శుక్రవారం కలెక్టర్ సత్యప్రసాద్, సీసీఎఫ్ (బాసర సర్కిల్) శర్వానంద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మొక్క నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్బన్ అటవీ పార్కుతో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం లభిస్తుందని తెలిపారు. పార్కులో ఏర్పాటు చేసిన బోర్డు మ్యాప్ ద్వారా అర్బన్ పార్కులో సౌకర్యాలు, మౌలిక వసతులను అటవీ శాఖ అధికారులు వివరించారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్, క్లాక్ టవర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రవిప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, మాజీ సర్పంచ్ గొడిసెల గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ నారాయణ, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల అర్బన్, జనవరి 24: రాజకీయాలు ఎన్నికల వరకేనని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని టౌన్‌హాల్లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కౌన్సిల్ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అలాగే, ఎమ్మెల్యేను కౌన్సిల్ సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు..

ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలి

కోరుట్ల, జనవరి 24: ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ గౌసూర్ రహ్మాన్, ఎన్ఎస్ఎస్ పీవో గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్‌ఖాన్, నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, మొయిజొద్దీన్, వంశీ, సుబ్రహ్మణ్యం, తదితరులున్నారు.

గేట్స్ అధ్యక్షుడిగా నవీన్‌గౌడ్

నవీన్‌గౌడ్

మెట్‌పల్లి రూరల్, జనవరి 24: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన బత్తిని నవీన్ గౌడ్ అమెరికాలోని గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ (గేట్స్) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అమెరికాలోని గేట్స్ సభ్యులు సమావేశమై నూతన అధ్యక్షుడిగా నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గేట్స్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు నీటిశుద్ధి యంత్రాలు, కంప్యూటర్లు వితరణ చేశారు. నవీన్ ఎన్నిక పట్ల వెల్లుల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి

కథలాపూర్, జనవరి 24: గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కథలాపూర్‌లో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం హరీశ్, పోడేటి రమేశ్, వంశీ, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కథలాపూర్, జనవరి 24: కథలాపూర్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎస్ఐ నవీన్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉయ్యాల శోభన్, కోట శంకర్, అంబటి పురుషోత్తం, సిరికొండ రాములు, కూన శ